వర్ధన్నపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

ఖిలావరంగల్: గాడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు

కరీమాబాద్: మొక్క నాటుతున్న కార్పొరేటర్ పోశాల పద్మ

ఖానాపురం: అశోక్‌నగర్‌లో ర్యాలీలో పాల్గొన్న ఏవో శ్రీనివాస్

వరంగల్‌చౌరస్తా : అవగాహన కల్పిస్తున్న వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్

ఊరూరా స్వచ్ఛదనం-పచ్చదనం

- కార్యక్రమాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పరిశుభ్రతతోనే గ్రామాల ప్రగతి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- వరంగల్‌లో పాల్గొన్న మంత్రి సురేఖ, కలెక్టర్ సత్య శారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- మొక్కలు నాటిన నాయకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలో ఊరూరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వర్ధన్నపేటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంటేనే ప్రగతి సాధిస్తాయని తెలిపారు. డ్రైనేజీల్లో దోమల నివారణ కోసం మందు పిచికారీతోపాటు పలుచోట్ల మొక్కలు నాటారు. అనంతరం నాటక కళాసమితి ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రం పురోభివృద్ధిలో ముందుంటుందని అభిప్రాయపడ్డారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ 17వ డివిజన్‌లోని గాడిపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో

నర్సంపేట: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దొంతి

ర్యాలీని కార్పొరేటర్ గద్దె బాబు ప్రారంభించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 34వ డివిజన్‌లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, 35వ డివిజన్‌లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, 38వ డివిజన్‌లో కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, కార్పొరేటర్లు పల్లం పద్మ, పోశాల పద్మ, గుండు చందన ఆయా డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరంగల్ 36వ డివిజన్ ఉర్దూ మీడియం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ పాల్గొని వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్పొరేటర్ బస్వరాజు శిరీషతో కలిసి మండిబజార్ నుంచి లక్ష్మీటాకీస్ వరకు ర్యాలీ నిర్వహించి, ఎల్లంబజార్‌లోని రిషి హైస్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. కాశీబుగ్గ 20వ డివిజన్ పద్మనగర్‌లో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ వరంగల్‌లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఎంజీఎం సెంటర్‌లో మంత్రి సురేఖ, మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్ రోడ్లు ఊడ్చారు. అనంతరం బల్దియా కార్యాలయ ఆవరణలో వారు మొక్కలు నాటారు. హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన, మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఏఎంసీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్ సాంబయ్యగౌడ్, కమిషనర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలో డీఎల్పీవో రాజీవ్‌కుమార్ పాల్గొని పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చెన్నారావుపేటలో జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొనారు. అలాగే, ఎల్లాయగూడెంలో మొక్కలు నాటారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఉప్పరపల్లి పాఠశాలలో మొక్కలు నాటారు. చెన్నారావుపేటలో జరిగిన కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీవాణి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బాలాజీ, ఎంపీవో శ్రీధర్‌రాజు, ఏపీవో అరుణ తదితరులు పాల్గొన్నారు. ఖానాపురంతోపాటు అశోక్‌నగర్‌లో నిర్వహించిన ర్యాలీల్లో ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు. సంగెం జీపీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్ పాల్గొని పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మండల ప్రత్యేకాధికారి వేదవతి, ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీవో కొమురయ్య పాల్గొన్నారు. రాయపర్తి 39 గ్రామ పంచాయతీల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. రాయపర్తిలో ర్యాలీ తీశారు. పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామసభలో సీఈవో, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి రాంరెడ్డి పాల్గొని స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులకు పారిశుధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

గిర్మాజీపేట: మండిబజార్‌లో అధికారుల ర్యాలీ

రాయపర్తిలో తహసీల్దార్ శ్రీనివాస్

కాశీబుగ్గ: ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ నరేందర్

దుగ్గొండి: మాట్లాడుతున్న డీఎల్పీవో రాజీవ్‌కుమార్

చెన్నారావుపేట: ఉప్పరపల్లి పాఠశాలలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మెడికల్ కాలేజీ సాధించిన ఘనత 'పెద్ది'దే..

ఖానాపురం, ఆగస్టు 5: నర్సంపేటకు మెడికల్ కళాశాలను సాధించిన ఘటన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర అన్నారు. మెడికల్ కళాశాలలో త్వరలో తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. నర్సంపేట లాంటి మారుమూల ప్రాంతానికి మెడికల్ కళాశాలను తీసుకొచ్చిన పెద్ది కృషి ఎనలేనిదన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కోరె సుధాకర్, మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్, దాసరి రమేశ్, బూస అశోక్, గంగాపురం రాజు, కోరె రాము పాల్గొన్నారు.

ఖానాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

భవనం పైనుంచి పడి ఒకరి మృతి

మట్టెవాడ, ఆగస్టు 5: మద్యం మత్తులో నాలుగో అంతస్తు నుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని గోండియా జిల్లా నవర్కాంత్ కాల ప్రాంతానికి చెందిన కొంతమంది భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం ఇటీవల వరంగల్‌కు వచ్చారు. ములుగురోడ్డులో ఐదుగురు కార్మికులు నాలుగు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. దిలీప్ తేజ్ రామ్(35) ఆదివారం రాత్రి మద్యం తాగి నాలుగో అంతస్తుకు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కిందపడి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అతడి స్నేహితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ సీఐ టి.గోపి తెలిపారు.

ఐ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు

- మంత్రి కొండా సురేఖ
- కలెక్టర్‌తో కలిసి నేత్ర వైద్యశాల తనిఖీ
- అపరిశుభ్రతపై అసహనం

సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న మంత్రి సురేఖ

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 5: వరంగల్ నేత్ర వైద్యశాలలో ఐబ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఆమె కలెక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించని వైద్యులు, ఆరోగ్యశ్రీ సిబ్బందికి షోకాజు నోటీసులు జారీ చేయాలని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్‌కుమార్‌ను ఆదేశించారు. దవాఖాన పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించిన మంత్రి శానిటేషన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని సూచించారు. వంటగతిని పరిశీలించి వసతులు సరిగా లేవని గుర్తించిన మంత్రి.. డైట్‌ను ఇందిర మహిళాశక్తి క్యాంటిన్‌కు అప్పగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే, హాస్పిటల్ వార్డుల్లో మూత్రశాలలను పరిశీలించి నీటివసతి సరిగాలేని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని, హాస్పిటల్‌కు కొత్తదనం తీసుకురావడానికి రంగులు వేయించాలన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

పోచమ్మమైదాన్/గిర్మాజీపేట: వరంగల్ దేశాయిపేటలో నిర్మించిన జర్నలిస్టుల డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి సురేఖ పరిశీలించారు. అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అలాగే, రామన్నపేటలోని బాలానగర్ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో చిన్నజీయర్‌స్వామి శిష్యబృందంతో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలను మంత్రి సురేఖ కలెక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. ముందుగా మంత్రికి పూర్ణకుంభంతో ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, కార్పొరేటర్ గందె కల్పన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్‌తో కలిసి మంత్రి ప్రదక్షిణలు చేశారు.

రూ. 50వేలు పోగొట్టుకున్న మహిళ

నర్సంపేట, ఆగస్టు 5: మహిళా కౌలు రైతు రూ. 50 వేలు పోగొట్టుకున్న ఘటన పట్టణంలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. చంద్రయ్యపల్లెకి చెందిన వీరమల్ల సుభద్ర నర్సంపేట శివారులో పొలం కౌలుకు తీసుకొని వరి నాటు వేయిస్తున్నది. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఆమె ఇంట్లో ఉన్న రూ. 50 వేలు తీసుకొని కూలీలతో వచ్చింది. నర్సంపేటలోని అంగడికి వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసింది. పర్సులో నుంచి డబ్బులు తీసి అతడికి ఇచ్చింది. పర్సును అక్కడే వదిలేసి, కూరగాయల సంచి పట్టుకుని వెళ్తున్నది. కొద్దిదూరం వెళ్లిన తర్వాత పర్సు లేకపోవడంతో తిరిగి అంగడికి వచ్చి కూరగాయలు కొనుగోలు చేసిన వ్యక్తికి విషయం చెప్పింది. తాను పర్సు చూడలేదని సమాధానం చెప్పడంతో లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మహిళ ఆత్మహత్య

గీసుగొండ, ఆగస్టు 5: కుమారుడు చనిపోయాడనే మనస్తాపంతో మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. సీఐ బాబులాల్ కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రింకు కుమార్ మండే, కాజల్‌దేవి(35) దంపతులు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో గణేశ ఈకోఫెడ్ కంపెనీలో పని చేస్తున్నారు. వీరి కుమారుడు ఆరు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. అప్పటి నుంచి కాజల్‌దేవి మానసికంగా కుంగిపోయింది. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైన్స్ షాపులో చోరీ

ఖిలావరంగల్, ఆగస్టు 5: శివనగర్‌లోని వజ్ర వైన్స్‌లో సోమవారం తెల్లవారుజామున చోరీ జరిగినట్లు మిల్స్‌కాలనీ సీఐ పీ మల్లయ్య తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి తాళం పగులగొట్టి క్యాష్ కౌంటర్‌లోని రూ. 30 వేల నగదును అపహరించాడు. నిర్వాహకుడు రవికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

'టీ సేఫ్' యాప్‌పై అవగాహన

కాశీబుగ్గ, ఆగస్టు 5: వరంగల్ 14వ డివిజన్ సుందరయ్యనగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం వరంగల్ షీటీం ఆధ్వర్యంలో టీ సేఫ్ యాప్‌పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళలపై లైంగిక దాడులు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన అవసరమని షీ టీం హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ అన్నారు. ఆపద సంభవించినప్పుడు షీటీం సీపీ వాట్సాప్ నంబర్ 8712685257. సీఐ 8712685142, ఎస్సై 8712685270 నంబర్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

'సీఐపై కేసు నమోదు చేయాలి'

ఖిలావరంగల్, ఆగస్టు 5: సైబరాబాద్ పరిధిలోని షాద్‌నగర్ అంబేద్కర్‌కాలనీకి చెందిన దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంఘీ ఎలేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో కొంతమంది పోలీసులు రాజకీయ నాయకులకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

'సభను సక్సెస్ చేయాలి'

వరంగల్‌చౌరస్తా, ఆగస్టు 5: తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన ఉద్యమకారులు, కళాకారులను గుర్తించి ప్రత్యేక పథకాలు అందించాలని తెలంగాణ జేఏసీ హనుమకొండ కన్వీనర్ జీకే స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఉద్యమకారుల సమాలోచన సమావేశాన్ని ఈ నెల 11న మధ్యాహ్నం 12గంటలకు కాజీపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

వినియోగదారులకు పార్కింగ్

కాశీబుగ్గ, ఆగస్టు 5: లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌కు వచ్చే వినియోగదారుల కోసం బైక్ పార్కింగ్ ఏర్పాటు చేస్తామని ఎనుమాముల మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల అన్నారు. సోమవారం ఆమె లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని పరిశీలించారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా శ్రీనివాస్

నర్సంపేట, ఆగస్టు 5: కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో ఈ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. తన ఎన్నికకు సహకరించిన వారికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

'ఆలయ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి'

చెన్నారావుపేట, ఆగస్టు 5: మండలకేంద్రంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గీత కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్య, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య, దొంతి శ్రీను, గొడిశాల మల్లయ్య, సురేందర్, సంతోష్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాను విజయవంతం చేయాలి

గిర్మాజీపేట, ఆగస్టు 5: ఉమ్మడి హనుమకొండ, వరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్‌మేళాలో ఇంటర్ (బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ) 75 శాతం మార్కులతో పాసైన వారు, ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డీఐఈవో కాక మాధవరావు కోరారు. వివరాలకు 7569177071 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఉపకరణాలను వినియోగించుకోవాలి

గిర్మాజీపేట, ఆగస్టు 5: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఉపకరణాలను వినియోగించుకోవాలని డీఈవో డీ వాసంతి సూచించారు. సోమవారం ఆమె జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలను అందించేందుకు అలీంకో కంపెనీ వైద్య బృందం వారు నిర్వహించిన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరానికి 130 మంది హాజరయ్యారు.

ముర్రజాతి పశువులను ఎంచుకోవాలి

సంగెం, ఆగస్టు 5: పశువులను కొనుగోలు చేసేప్పుడు పాడిరైతులు ముర్రజాతిని ఎంచుకోవాలని మండల పశువైద్యాధికారి వల్లెరాజు సూచించారు. మహిళాశక్తి పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు మండలకేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. మండలానికి 109 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో గవిచర్ల పశువైద్యాధికారి రాజేశ్‌రెడ్డి, ఎంపీఎం కిషన్, సీసీలు ఏలియా, కృష్ణమూర్తి, రాజయ్య, కుమారస్వామి, అధ్యక్షురాలు కల్యాణి, కోశాధికారి రేణుక పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రార్

సబ్‌రిజిస్ట్రార్‌కు బొకే ఇస్తున్న సిబ్బంది

కరీమాబాద్, ఆగస్టు 5: ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ నరేంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నరేంద్రను సిబ్బంది, దస్తావేజు లేఖర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ

నర్సంపేట: నర్సంపేట సబ్ రిజిస్ట్రార్‌గా గిరిధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాంకిశోర్‌రెడ్డి ఇటీవల బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గిరిధర్ బాధ్యతలు చేపట్టారు.

దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, ఆగస్టు 5: జక్కలొద్దిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను కొనుగోలు చేసే వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి తెలిపారు. ఈ నెల 9లోగా సంప్రదించాలని కోరారు.

ఉషాదయాశ్‌కు వినతిపత్రం ఇస్తున్న మండల రైతులు

రుణమాఫీ చేయాలని వినతి

నెక్కొండ, ఆగస్టు 5: అర్హులైన తమకు రుణం మాఫీ కాలేదని నెక్కొండ మండల రైతులు వాపోయారు. ఈ మేరకు వరంగల్ కలెక్టరేట్, జేడీఏ కార్యాలయాలకు సోమవారం వెళ్లి ఆందోళన చేశారు. అనంతరం జేడీఏ కార్యాయలంలో ఉషాదయాశ్, ఏవోబీ ఆర్ఎం కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, రైతులు చీకటి సారయ్య, ఉపేందర్, మంగిశెట్టి వెంకన్న, ఎలేందర్, యాకయ్య, మాదాటి వెంకటేశ్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

ఖిలావరంగల్, ఆగస్టు 5: వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలోని రోడ్లపై పడిన గుంతలను ఆర్‌అండ్‌బీ అధికారులు సోమవారం పూడ్చివేశారు. 'ప్రమాదాలకు నిలయంగా గుంతలు' శీర్షకను నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఘనంగా నరేందర్ పుట్టిన రోజు వేడుకలు


వరంగల్: భద్రకాళీకి పూజలు చేస్తున్న నన్నపునేని

గిర్మాజీపేట/కరీమాబాద్/వరంగల్/వరంగల్‌చౌరస్తా/కాశీబుగ్గ, ఆగస్టు 5: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శివనగర్‌లోని నరేందర్ ఇంటికి చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రామన్నపేట వేంకటేశ్వరాలయంలో పూజలు చేశారు. భద్రకాళీ ఆలయాన్ని దర్శించుకున్నారు. వరంగల్ 32, 39, 40, 41, 42 డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. రంగశాయిపేటలోని మంకీ ఫుడ్‌కోర్టులో నన్నపునేని మొక్కలు నాటారు. 36వ డివిజన్ చింతల్ డివిజన్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ కేక్ కట్ చేశారు. కాశీబుగ్గ చౌరస్తాలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు చిలువేరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

త్వరలోనే తరగతులు ప్రారంభం: దొంతి


వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేటరూరల్, ఆగస్టు 5: నర్సంపేట వైద్య కళాశాలలో త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సర్వాపురం శివారులో నిర్మాణంలో ఉన్న 250 పడకల జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల పనుల పురోగతిని తెలుసుకున్నారు. వైద్య బృందంతో కలిసి అన్ని భవనాలు, వైద్య పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్ పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వీడాలి

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వీడి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. సోమవారం జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవో కృష్ణవేణి, డాక్టర్ మనోజ్‌లాల్, టీజీఎంఐడీసీ